# వేదిక

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

## నమస్తే తెలంగాణ

### తెలంగాణ గొంతు పిసకడమే!

అసెంబ్లీ ఎన్నికల ఓటమితో బీఆర్ఎస్ పనైపోయిందని జాతీయపార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు భ్రమపడ్డాయి. ఇక తమదే రాజ్యమని సంబురపడిపోయాయి. కేసీఆర్ అనారోగ్యం, ఇతర సమస్యలు బీఆర్ఎస్‌ను ముందుకు కదలనీయవని, ఇక బీఆర్ఎస్ పుంజుకొనే అవకాశాలు పెద్దగా లేవని నక్క ఆశలు పడ్డాయి. కానీ, ఆ పార్టీల ఆశలను, ఆకాంక్షలను బద్దలుకొడుతూ అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా, ప్రతికూల పరిస్థితులకు వెరవకుండా కేసీఆర్ ఎన్నికల ప్రచారంలోకి దూకారు. ప్రజల్లోకి దూసుకువెళ్లారు. మారిన పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గమనించారు. వారి గోడు చెవియొగ్గి విన్నారు. వారికి భుజం తట్టి భరోసా ఇస్తున్నారు. మీడియా ఇంటర్వ్యూల్లోనూ తనదైన ప్రత్యేక ముద్రను చాటుకున్నారు. దీంతో సీన్ మారిపోయింది. నాలుగు నెలలు తిరగకముందే బీఆర్ఎస్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. ప్రజలతో కేసీఆర్ మమేకమవుతున్నారు. జరిగిందేదో జరిగింది, కాగల కార్యం ముందుంది అంటూ ఓటర్లకు కర్తవ్య బోధ చేస్తున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్తున్నారు. ఢిల్లీలో తెలంగాణ వాణి బలంగా వినిపించాలంటే బీఆర్ఎస్‌ను అత్యధిక ఎంపీ సీట్లను అందించాలని ప్రజలను కోరుతున్నారు. దీంతో బీఆర్ఎస్ ప్రభంజనం వీయడం మొదలైంది. కేసీఆర్ ఎక్కడకు వెళ్లినా వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. ప్రజల ఆదరణను చూసి బెదిరిన కాంగ్రెస్, బీజేపీలు ఎలాగైనా కేసీఆర్‌ను కట్టడిచేయాలని కుమ్మక్కయ్యాయి, కుట్రలు పన్నాయి. కాంగ్రెస్ ఫిర్యాదు చేసిన వెంటనే ఈసీ చర్య తీసుకోవడం చకచకా జరిగిపోయాయి.

ఇది కేసీఆర్ ప్రచారాన్ని అడ్డుకునే కుట్రలో భాగమే. ప్రధానికి ఒక నీతి, విపక్ష నేతకు మరొక నీతి అన్నట్టుగా ఈసీ చర్యలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఒక్కొక్కరి విషయంలో ఒక్కో విధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపణలు వెల్లువెత్తున్న నేపథ్యంలో ఇది జరగడం అనేక సందేహాలకు తావిస్తున్నది. ప్రధాని నరేంద్ర మోదీ బాహాటంగా మత విద్వేషాలను రెచ్చగొట్టే రీతిలో ప్రసంగాలు చేస్తే మొదట మౌనం వహించి విపక్షాల ఒత్తిడి పెరిగిన తర్వాత నామ మాత్రంగా పార్టీ అధ్యక్షునికి లేఖ రాసి ఊరుకుంది. ఇప్పటిదాకా ఎలాంటి చర్యా తీసుకోలేదు. ప్రధాని ప్రస్తావించిన అంశాలపై దేశవ్యాప్తంగా గగ్గోలు బయల్దేరిన సంగతి తెలిసిందే. ఆ స్థాయిలో కేసీఆర్‌పై సాధారణ ప్రజానీకంలో ఎలాంటి విమర్శలు రానప్పటికీ ఆగమేఘాలమీద బస్సు యాత్రకు బ్రేక్ వేసేందుకు సమాయత్తమైంది. ఈసీ దగ్గర బీజేపీకి, ప్రతిపక్షాలకు వేర్వేరు చర్యలు ఉండటాన్ని ఇది సూచిస్తుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ఈసీ కమిషనర్ల నియామకాలను వివాదాలు చుట్టుముట్టడం తెలిసిందే. ప్రధాని, సీజేఐ, ప్రతిపక్ష నేత సభ్యులుగా నియామక కమిటీ ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ కేంద్రం సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రి ఉండేలా నిబంధనలను మార్చింది. ప్రధాని, కేంద్ర మంత్రి కమిటీలో ఉంటే మొగ్గు ఎటువైపు ఉంటుందో తెలిసిందే. పైగా అతితక్కువ సమయంలో ఎంపిక పూర్తిచేసి, ఎన్నికల వేళ హడావుడిగా ఇద్దరు కమిషనర్లను నియమించింది. దీనిపై ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదురి అసమ్మతి వ్యక్తం చేశారు కూడా. మరోవైపు కమిషనర్ల నియామకాలపై సుప్రీంకోర్టు ఎలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేయనప్పటికీ ప్రభుత్వం చూపిన తొందరపాటును మాత్రం ఎత్తిచూపడం గమనార్హం. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కమిషన్ నియామకాలు ఈ విధంగా అనుమానాస్పదం కావడం ప్రజాస్వామ్యానికి ఏ విధంగా ఉపకరిస్తాయో ఎవరికి వారు తేల్చుకోవాల్సిందే. అంతిమంగా ఎన్నికల సంఘం విశ్వసనీయత ప్రశ్నార్థకమైంది.

# ఉద్యమ సూర్యుడి ఉక్కు సంకల్పం

వద్దిరాజు రవిచంద్ర
98481 56561

**ఓవైపు అసెంబ్లీ ఎన్నికల నిరాశాజనకమైన ఫలితాలు, మరోవైపు రాజకీయంగా పెంచి పెద్దచేసిన నాయకులు కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి చేసిన మోసపు గాయాలు.. అన్నింటికీ మించి కన్న కూతురిని అక్రమంగా అరెస్టు చేసి కటకటాలపాలు చేసిన కేంద్ర ప్రభుత్వం.. ఇవేవీ ఉద్యమ సూర్యుడు కేసీఆర్‌ను కుంగదీయలేదు. సరికదా సరికొత్త ఉత్సాహంతో పార్టీ శ్రేణులను, కార్యకర్తలను మేల్కొల్పుతూ, ప్రోత్సహిస్తూ సాగుతున్న కేసీఆర్ బస్సుయాత్ర బీఆర్ఎస్ జైత్రయాత్రను, ప్రత్యర్థులపై దండయాత్రను తలపిస్తున్నది.**

ఏడు పదుల వయసున్న కేసీఆర్.. తుంటి ఎముక గాయంతో బాధపడుతూనే తాను పోరాడి సాధించిన తెలంగాణ గడ్డపై అలుపెరగని యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రస్థానంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా, అలుపెరగకుండా బస్సుయాత్రను మహోద్యమంలా ముందుకు తీసుకెళుతున్నారు. అధికారంలోకి వచ్చిన కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు జెండా ఎగురవేశారని కేసీఆర్ వెంట నడుస్తున్న లక్షలాది మంది జన ప్రభంజనం చెప్పకనే చెప్తున్నది.

జన హోరుతో, ప్రజా స్పందనతో మహానాయకుడు కేసీఆర్ బస్సుయాత్ర తెలంగాణలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ మహోద్యమంలా ముందుకు కదులుతున్నది. యావత్ తెలంగాణ సమాజాన్ని రాజకీయ శక్తిగా మలిచిన రాజనీతి దురంధరుడు, బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సుయాత్ర.. ప్రస్తుతం తెలంగాణలో రైతులు, యువత, మహిళలతో పాటు సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ చేసిన మోసాలేంటో స్పష్టంగా తెలియజేసేలా ఆలోచనలో పడేసింది. ముఖ్యంగా దళితులు, రైతులు, బీసీలు, గిరిజనులు, మైనారిటీలు ఇలా పలు సామాజిక వర్గాలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఉపన్యాసాలతో ప్రజల హృదయాలను ఉప్పొంగేలా చేసిన మహా ఉపన్యాసకులు కేసీఆర్ పర్యటనతో రైతుల్లో రెట్టించిన విశ్వాసం పెల్లుబుకుతున్నది. ఏడు రోజులుగా సాగుతున్న కేసీఆర్ బస్సుయాత్రలో రైతులు వేలాదిగా పాల్గొంటుండటమే అందుకు నిదర్శనం. కాంగ్రెస్ పాలనలో కష్టాలపాలైన రైతన్నలు దారి పొడవునా కేసీఆర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు.

మిర్యాలగూడ, సూర్యాపేట, భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ తదితర ప్రాంతాల్లో జరిగిన కేసీఆర్ రోడ్‌షోలకు అశేష జనవాహిని హాజరైంది. కేసీఆర్ రోడ్‌షోలు జరిగే ప్రాంతాలన్నీ రైతులతో కిక్కిరిసిపోతున్నాయి. పంటలు ఎండిపోయాయని, రైతుబంధు అందలేదని, రుణ మాఫీ చేయలేదని రైతులు వాపోతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సబ్బండ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కేసీఆర్ బస్సు యాత్రలో భాగమవుతున్నారు.

గతేడాది నవంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అలవిగాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన బాసలను మర్చిపోయిన కాంగ్రెస్ పాలకులు తెలంగాణను ఆగమాగం చేశారు. ఫలితంగా బీఆర్ఎస్ పాలనలో పదేండ్ల పాటు సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణ నేడు కరువు కోరల్లో చిక్కుకున్నది. నాడు ధాన్యపు రాశులతో కళకళలాడిన పంట పొలాలు నేడు సాగునీరు లేక ఎండిపోయి రైతుల కన్నీళ్లతో తడుస్తున్నాయి. దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ఎవుసం ప్రస్తుతం నిరాదరణకు గురవుతున్నది. ఉమ్మడి ఏపీలో 58 ఏండ్ల పాటు తెలంగాణ ప్రజలను అష్టకష్టాల పాలు చేసిన కాంగ్రెస్ మళ్లీ అరిగోస పెట్టేందుకే గద్దెనెక్కింది. అందుకే గత ప్రభుత్వం అమలుచేసిన హామీలను పక్కన బెట్టడమే కాకుండా తాను ఇచ్చిన వాగ్దానాలపైనా నోరుమెదపడం లేదు. మాయమాటలతో, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను నిలువునా ముంచింది. ఆరు గ్యారెంటీలతో ప్రజలను ఏమార్చింది. నాలుగు నెలల్లోనే తెలంగాణను నాశనం చేసింది. అందుకే ఆరు గ్యారెంటీలు సహా 420 హామీలు ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్‌పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు. ఆ పార్టీ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారు.

**ఆడబిడ్డల పెండ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఆ ఊసే ఎత్తడం లేదు. ఈ ఐదు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష వివాహాలు జరిగాయి. వారిలో ఏ ఒక్కరికీ తులం బంగారం కాదు కదా, ఈసమెత్తు ఇనుము కూడా ఇవ్వలేదు. ఆడబిడ్డలకు బకాయిపడ్డ బంగారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి.**

రైతుబంధు సంగతి సరేసరి. ఎప్పుడో నాట్లు వేసే సమయానికి పెట్టుబడి సాయంగా అందాల్సిన రైతుబంధు ఇప్పటికీ రైతులకు అందలేదు. రైతుబంధుపై ముఖ్యమంత్రి, మంత్రులు పూటకో మాట మాట్లాడుతుండటం విడ్డూరం. పైగా రైతుబంధు అడిగినవారిని చెప్పుతో కొట్టాలని ఓ మంత్రి పిలుపునివ్వడం సిగ్గుచేటు. యాసంగి పంట చేతికొచ్చినా అనేకమంది అన్నదాతలకు పెట్టుబడి సాయం అందలేదు. అందుకే రైతుబంధు కోసం రూ.వేల కోట్లు కేటాయించి భరోసా కల్పించిన సంక్షేమ సర్కార్‌ను రైతులు తలుచుకుంటున్నారు.

రైతుబంధు అందించకుండా, సాగునీరు ఇవ్వకుండా రైతులను అరిగోస పెట్టిన కాంగ్రెస్ సర్కార్.. ఆఖరుకు ధాన్యం కొనుగోళ్లలోనూ అలసత్వం వహిస్తున్నది. అష్టకష్టాలు పడి పండించిన కొంచెం ధాన్యాన్ని అమ్ముకునేందుకు కర్షకులు నానా కష్టాలు పడుతున్నారు. గత ఇరవై రోజుల నుంచి కల్లాల్లోనే ధాన్యం ఆరబోసుకుంటున్నారు. ధాన్యం గింజ కొనే దిక్కు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. మరోవైపు రెండు దఫాలుగా రూ.30 వేల కోట్ల వరకు బీఆర్ఎస్ సర్కార్ రుణ మాఫీ చేయగా.. అధికారంలోకి వస్తే రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటమార్చింది. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15న రుణ మాఫీ చేస్తామంటూ మరోసారి రైతులను మోసం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక రుణమాఫీ ఊసే ఎత్తరనే విషయం అర్థమవుతున్నది.

ఆరు గ్యారెంటీల్లో ఐదింటిని ఇప్పటికే అమలు చేశామని కాంగ్రెస్ అబద్ధాలు చెప్తున్నది. కానీ, ప్రతీ మహిళకు రూ.2,500, నిరుద్యోగ యువతకు రూ.4 వేల భృతి, రైతుభరోసా పేరిట రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు సాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పింఛన్లు పెంపు, ఆటో కార్మికులకు రూ.12 వేలు సాయం తదితర హామీలు ఇంకా అమలు కాలేదన్నది వాస్తవం. ఈ వాస్తవం ప్రజలకు కూడా తెలుసన్న విషయాన్ని కాంగ్రెస్ మరిచిపోయినట్టు ఉన్నది. కేసీఆర్ హయాంలో పరీక్షలు సహా అన్ని ప్రక్రియలు పూర్తయిన 30 వేలకు పైగా ఉద్యోగ నియామకాలను తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చూడటం సిగ్గుచేటు.

కేసీఆర్ చతురతతో రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. సారే రావాలని, సారే కావాలని బస్సుయాత్రలో ప్రజలు కోరుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అత్యధిక స్థానాలు కట్టబెట్టి ఆశీర్వదిస్తామని ప్రజలే స్పష్టం చేస్తున్నారు. జన ప్రభంజనం మధ్య మహానాయకుడు కేసీఆర్ చేస్తున్న బస్సుయాత్ర చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. ఈ బస్సుయాత్రే విజయయాత్రగా మారడం తథ్యం. జయహో కేసీఆర్.

(వ్యాసకర్త: బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు)

### ప్రజల ఓట్లను దగా చెయ్యొద్దు..!

ఏవీ వేసవిలో
నిండిన చెరువులు
నిండు కుండల్లా ఉన్న ప్రాజెక్టులు

ఏ నేల పంట చూసిన
ఎండిపోయిన వరిమల్లు
అన్నో ఇన్నో పండితే
కొనే నాథుడు లేడాయె

ఎటుచూసినా రైతుల కన్నీళ్లు!
ఎద యెదలోన వ్యథలు
ఆటోవాలాలకు
ఉరితాళ్లు
కర్షకులకు అరి రామ గోస!
ఆత్మహత్యల బాట!

తులం బంగారం
ఎక్కిరిస్తుంది
పింఛన్లు ఏమాయే,
రైతుబంధు రాదాయే
రైతుబీమా లేదాయే
కౌలుదార్లు
వలసబాట పట్టిరి!
పచ్చని తెలంగాణకు
మిడతల దండు పట్టే
తెలంగాణ పాడైపాయే

చెప్పేదొకటి చేసేదొకటితో
తెలంగాణ అతలాకుతలమాయే!
ఇల్లలకగానే పండుగంటిరి
పొయ్యిలో ఇంకా
పిల్లి లేవదాయే?

అకాల వర్షానికి అదేమి రోగమో!
గోడదెబ్బ చెంపదెబ్బ రైతన్నలకు
కడగండ్ల బాధ!

ఆపన్నహస్తం అందించి
ఆదుకునేదెవ్వరు?
ఉట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేలు చేసే వారెవ్వరు?
గత ఎన్నికలకు
మాటలు కోటలు దాటే
కర్షకుల పంటల నేలలకు
నెర్రలొచ్చి నెత్తికి చేతులాయే!
అనావృష్టికి ఆదుకునే
ప్రభుత్వం లేదాయే!

ఓటేస్తేనే ఆడవారికి ఫ్రీ బస్సు!
బ్లాక్‌మెయిల్ రాజకీయమాయే!!

డాక్టర్ గన్నోజు శ్రీనివాసాచారి
85558 99493

# 'తెలంగాణ ద్రోహి' బహిరంగ లేఖ!

లక్ష్మీ పీ సురేష్

**నా ఫేస్‌బుక్ పోస్టులు చదివిన చాలామంది ఇన్‌బాక్స్‌లో అడుగుతున్న ఒక ముఖ్యమైన ప్రశ్న 'మీరు బీఆర్ఎస్‌కు చెందినవారా?' అని. ఈ అనుమానం చాలామందికి ఉన్నదేమో అనిపించి ఈ సుదీర్ఘ వివరణ ఇస్తున్నాను.**

**No:** నాకు బీఆర్ఎస్‌లో మా 'నాయిన' కేసీఆర్ నుంచి సామాన్య కార్యకర్త వరకూ ఎవరితోనూ ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు లేవు. My love on KCR is unconditional.

**Who Am I:** ఖమ్మంలో జననం, పెళ్లయ్యాక వరంగల్‌లో స్థిర నివాసం. ఇద్దరు పిల్లలు. జాబ్ చేయడం లేదు. వరంగల్‌లో జేపీఎన్ రోడ్డులో మాకో మెడికల్ షాప్ ఉన్నది. దయచేసి ఇన్‌బాక్స్‌లో ఇవే ప్రశ్నలడిగి విసిగించకండి. I Request.

**Why am I Writing:** కోట్ల మంది తెలంగాణ యువతీయువకుల వలె నేను సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యం చేయబడ్డాను, నిరాదరించబడ్డాను, హేళన చేయబడ్డాను. నా భాష, నా యాస, నా ప్రాంతీయత వల్ల అవమానించబడ్డాను. పోలీసు దెబ్బలాంటి కంటికి కనిపించని ఒక అదృశ్య నిషేధ వలయం నా చుట్టూ ఆవరించి ఉండేది. కొన్నేళ్లు హైదరాబాద్‌లో ఉండి మా ఊరు వెళ్లినప్పుడు 'ఏందే నువ్వు ఆంధ్రోళ్ల తీరున మాట్లాడుతున్నవ్' అని మా అమ్మ అనేంతవరకూ నేను నా మూలాల నుంచి చాలాదూరం వెళ్లానని గమనించలేదు.

'కేసీఆర్' అనే ఈ మూడక్షరాలు నా జీవితంలోకి వచ్చిన తర్వాతే నేను పనిచేస్తున్నచోట నా నిజమైన ఉనికిని గర్వంగా చెప్పుకోవడం మొదలుపెట్టాను. తెలంగాణ వచ్చింది. నా కడుపు నిండింది. నా యాసను నేను గర్వంగా మాట్లాడటం అలవాటు చేసుకున్నాను. పదేండ్లు గడిచాయి. మా భూముల రేట్లు పెరిగాయి. కొన్ని కష్టాలు తీరాయి. కొన్ని సుఖాలకు అలవాటుపడ్డాను. అనేకమంది సాధారణ ప్రజల రొటీన్ రికామీ లైఫ్‌లోకి వచ్చినట్టే, నా జీవితంలోకి కూడా సోషల్ మీడియా వచ్చేసింది. సరిగ్గా అసెంబ్లీ ఎలక్షన్లకు నాలుగు నెలల ముందు నుంచి 'కేసీఆర్ వ్యతిరేక ప్రచారం' ఒక వెల్లువలా నన్ను చుట్టేసింది.

ఫేస్‌బుక్‌లూ, రీల్సూ, మీమ్సూ, ట్రోల్సూ.. తెలంగాణ వాదులుగా, తెలంగాణ మేధావులుగా నేను గౌరవించే కొంతమంది పోస్టులు, వ్యాసాలు.. ప్రింట్, ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియాలో కథనాలు, ఎడిటోరియల్సూ.. ఒకటి గాదు, వందలు, వేలు. చాపకింద నీరులా నాకే తెలియకుండా నాలో ఒక 'సూడో ఆత్మగౌరవం' అనే ఇగోను పెంచిపోషించాయి. వీళ్లందరూ కలిసి నా చదువూ, నా తార్కిక జ్ఞానం, నా సునిశిత పరిశీలనా శక్తినీ గ్రహణంలా కమ్మేశారు.

'కేసీఆర్‌ది దొరల రాజ్యం, గడీల పెత్తనం' అన్నారు. మా నాయిన ఇసొంటాడా అని పిచ్చి కోపం వచ్చింది. కానీ, మా తాత నుంచి నా పిల్లల వరకూ– అసలు తెలంగాణలో దొరలన్నా, పటేళ్లన్నా రెడ్లేననీ, మెజారిటీ పరిపాలకులు వాళ్లేననీ, బంగ్లాలు, కోటలు, గడీలు వాళ్లవేననీ మరిచిపోయాను. గంటసేపు గూగుల్‌లో చూస్తే వీటికి క్లారిఫికేషన్ దొరుకుతుందనే బేసిక్ కామన్‌సెన్స్‌ను కోల్పోయాను.

'కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో పంటడు, ప్రజలను కలవడు, ప్రజాస్వామ్యంలో ఆయనొక నియంత' అన్నారు. మళ్లీ ఇన్‌ఫ్లూయెన్స్, మళ్లీ ఆగ్రహం. ఇంత అహంకారమా కేసీఆర్‌కు అని మండిపోయాను. కానీ, జీవితకాలంలో నేనసలు ముఖ్యమంత్రిని కాదు గదా, కనీసం మా ఏరియా కార్పొరేటర్‌ను కూడా కలవలేదన్న నిజాన్ని చాలా కన్వీనియెంట్‌గా మర్చిపోయాను. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని నన్ను నమ్మించారు. తొంభై వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందన్న చిన్న లాజిక్ కూడా ఆలోచించలేదు. వాట్సప్‌ల్లో, సోషల్ మీడియాలో వచ్చే 'Anti-Kcr' ఇన్ఫర్మేషన్‌ను కనీసం క్రాస్ వెరిఫికేషన్ చేసుకోలేనంత పనికిమాలిన 'అభూత కాల్పనిక ఆత్మగౌరవం' నాది అని అప్పుడు గ్రహించలేకపోయాను. మా ఇంటిముందు డ్రైనేజీ పైప్‌లైన్ మార్చలేదని మా సిట్టింగ్ ఎమ్మెల్యే మీద కోపం ఉండనే ఉంది. 'ఆ ఎమ్మెల్యే పోవాలి, కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా నిలవాలి, ఆ దెబ్బకు మారిన మనిషిగా కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి' అని ఒక 'సూడో బ్రాడ్ థింకింగ్' మైకంలో మా భార్యాభర్తలిద్దరం కాంగ్రెస్‌కు గుద్దేశాం.

**The Great Conspiracy:** పొద్దున లేస్తే ప్రశ్నించాలి, ప్రశ్నించాలని కేసీఆర్ మీద రోజుకో నెగెటివ్ పోస్టు పెట్టి, రాతలు రాసి 'ఆత్మగౌరవం' తోలూ తొక్కా అని ఊదరగొట్టి నా బుర్ర తినేసిన ఈ ప్రోగ్రెసివ్ థింకర్స్, సోకాల్డ్ మేధావులు, మీడియా, లెఫ్ట్ వింగ్ ఫాలోవర్స్.. ఒక్కడు కూడా ఇన్ని హామీలిచ్చి ఒక డెడ్‌లైన్ కూడా గౌరవించని ప్రభుత్వాన్ని గానీ, రేవంత్‌ను గానీ విమర్శిస్తూ ఒక మాటనడం గానీ, ఓ పోస్ట్ పెట్టడం గానీ చేయడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రా పాలకులు తెలంగాణకు చేసిన మోసం కంటే వీళ్లు చేసిన మోసమే పెద్దది. ఇది తిన్నింటి వాసాలు లెక్క పెట్టడం కాదు, తిన్నింటి వాసాలకు నిప్పుపెట్టడం. ఫైనల్‌గా నాకు అర్థమైంది ఏమంటే వీళ్ల దొంగ ఆత్మగౌరవపు ఆగ్రహాలు, బూటకపు ప్రజాస్వామిక విలువలూ, వీళ్ల మన్నూ మశానం, శ్రాద్ధం, పిండాకూడు అన్నీ ఒక్క కేసీఆర్ మీదనే. విమర్శల పేరుమీద విషం మాత్రమే చిమ్మారని మెల్లిగా అర్థమైంది.

**A Small Mistake That Costed 5 years:** ఎన్నికల ఫలితాలు వచ్చిన వారానికి గానీ ఇప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రి కాదన్న సత్యం నాకు సింక్ గాలేదు. ఐదు నెలలు గడిచిపోయాయి. అలవిమాలిన హామీలిచ్చిన రేవంత్ సర్కారు, ఒక్క మహిళకు ఫ్రీ బస్ తప్ప ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. మా పొలానికి రావలసిన రైతుబంధు రావడం లేదు. పదేండ్ల తర్వాత మాకు కరెంటు పోవడం మొదలైంది. మా అపార్ట్‌మెంట్‌లో మొదటి నెల వాటర్‌ట్యాంకర్ బిల్లు వచ్చింది. కేసీఆర్ ఉండటానికి, లేక పోవడానికి తేడా ఎలా ఉంటుందో లాగి దవడమీద కొట్టినట్టు తెలుస్తున్నది. వాస్తవాల దెబ్బకి నాలోని సూడో-ఆత్మగౌరవం చచ్చిపోయి నా ఒరిజినల్ తెలంగాణ ఆత్మగౌరవం నిద్రలేవడం మొదలైంది. నేను ఆలోచించడం మొదలుపెట్టాను.

పదవో, ప్రయోజనమో, ప్రాజెక్టో ఆశించి కేసీఆర్ అపాయింట్‌మెంట్ దొరకని మేధావులు, మీడియా వాళ్లు 'కేసీఆర్ ప్రజలను కలవడం లేదు' అని పోస్టులు పెట్టి, అబద్ధపు రాతలు రాశారు. 24 గంటల కరెంటూ, నీళ్లూ అనుభవిస్తూ సుఖంగా ఉన్న నాలాంటి అమాయకులను రెచ్చగొట్టారు. వీళ్ల 'పొలిటికల్ డ్రామా'లో 'ఆత్మగౌరవం' అనే ఫేక్ ఎమోషనల్ మసాలా అంటించి నన్ను 'పావు'గా వాడుకున్నారు.

**My intellect was abused**
**My sensibilities were influenced**
**My rationality was corrupted.**

నేను చేయని తప్పుకు నాకు ఐదేండ్ల శిక్ష విధించారు. నాకే తెలియకుండా నేను కేసీఆర్‌కు ద్రోహం చేశాను. కేసీఆర్‌కు ద్రోహం చేయడమంటే తెలంగాణకు ద్రోహం చేయడమే. ఆయనను మోసం చేయడమంటే మా నాయినను మోసం చేయడమే. బీఆర్ఎస్ గెలుపుకు తగ్గిన సుమారు 2 శాతం ఓట్లలో మా 2 ఓట్లు కూడా ఉన్నాయి. ఈ సత్యం నాకు నిద్ర పట్టనివ్వడం లేదు. ఈ నిజం నాకు అంతులేని దుఃఖాన్ని కలిగించింది. ఒక పశ్చాత్తాప పవనం నన్ను నిలువెల్లా ఊపేసింది. నా తప్పును నేను దిద్దుకోవాలి.

**What Am I Expecting:** ఏ సోషల్ మీడియా వల్ల ఇన్‌ఫ్లూయెన్స్ అయ్యి మా నాయినకు వేయాల్సిన మా 2 ఓట్లు గల్లంతు చేశానో, అదే సోషల్ మీడియాను ఉపయోగించి మరో 2 ఓట్లు అదనంగా మా నాయినకు వేయించాలి. నాలాగా మోసపోయినవాళ్లలో కేవలం ఇద్దర్ని అయినా నేను ఇన్‌ఫ్లూయెన్స్ చేయగలిగితే నా తప్పుకు ప్రాయశ్చిత్తం చేసుకున్నట్టే. నాలాగా మోసపోయిన ఈ 2 శాతం ఓటర్లలో చిన్న కదలిక వచ్చినా మేం 4 శాతం ఓట్లు ఇన్‌ఫ్లూయెన్స్ చేసి మా తల్లి తెలంగాణ రుణం తీర్చుకోగలుగుతాం కదా అనిపించింది.

నిజమైన ప్రోగ్రెసివ్ థింకర్స్, నిజాయితీ ఇంకా మిగిలిన మేధావులు, అట్టడుగున ఎక్కడో ఇంకా స్వచ్ఛతగల తెలంగాణ వాదులు నాలాంటి సామాన్యులను ఎంత మానసిక వేదనకు గురిచేశారో గమనించి కొంచెమైనా ఆత్మవిమర్శ చేసుకోకపోతారా అన్న అదనపు ఆశ ఉండనే ఉన్నది. ఇంతకన్నా ఎక్కువగా నా పోస్టుల నుంచి నేనేం ఆశించడం లేదు.

(సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫేస్‌బుక్ పోస్ట్)




## ఆయనను చూసి మేం నేర్చుకోవాలా?

*ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ పూర్తిగా విఫలమయ్యారు. ఉన్నావ్, హత్రాస్, లఖింపూర్ ఖేరి లాంటి అతి క్రూరమైన ఘటనలు ఆయన పాలనలోనే జరిగాయి. రైతులను ఓ కేంద్ర మంత్రి కుమారుడు కారుతో తొక్కి చంపింది ఆయన హయాంలోనే. అటువంటి వ్యక్తి పాలనను చూసి శాంతిభద్రతల అమలు తీరును నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు.*

**- అభిషేక్ బెనర్జీ,** టీఎంసీ నేత

## లేఖ

### రైతులను ఆదుకోవాలె

గత డిసెంబర్ వరకు దర్జాగా బతికిన రైతన్నకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. మొన్నటివరకు రైతుబంధు రావడం లేదని గగ్గోలు పెట్టిన రైతులు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వడ్లు కొనడం లేదని రోడ్డెక్కి నిరసనలు చేస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రణాళిక లేమితోనే రాష్ట్రంలో ఎక్కడికక్కడ కల్లాలలో వడ్లు పేరుకుపోయాయనడంలో సందేహం లేదు. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తానని గొప్పలకు పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి ఇయ్యకపోగా కనీసం వడ్లను కొనే పరిస్థితిలో కూడా లేదు. ఆరు గాలం శ్రమించిన రైతులు వడ్ల కుప్పల కాడ పడిగాపులు కాస్తుంటే, ఢిల్లీ పెద్దల మెప్పును పొందడానికి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్న